# 'పుట్ట'కు ఓటు వేసి ఆశీర్వదించండి



మంథని : మ్యానిఫెస్టో కరపత్రం అందజేస్తున్న పుట్ట శైలజ, నాయకులు

- మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ
- కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

మంథని, నవంబర్ 16: మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న పుట్ట మధుకు ఓటు వేసి ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా పట్టణంలోని మూడో వార్డులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో మంథని మేజర్ పంచాయతీలోని అంబేద్కర్‌నగర్‌ను ఎవరూ పట్టించుకోలేదన్నారు. తాను మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికైన పుట్ట మధూకర్ నేతృత్వంలో బీఆర్ఎస్ సర్కారు సహకారంతో అంబేద్కర్‌నగర్ రూపు రేఖలను మార్చామని పుట్ట శైలజ గుర్తు చేశారు. ఈ వార్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. మేజర్ పంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయించామని చెప్పారు. పుట్ట మధూకర్ ప్రత్యేక చొరవతో అంబేద్కర్‌నగర్‌లోని చెరువును సుందరీకరించి అంబేద్కర్ చెరువుగా నామకరణం చేశామని తెలిపారు. చెరువులో గౌతమబుద్ధుడు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశామని వివరించారు. పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరెపల్లి కుమార్, వీకే రవి, గర్రెపల్లి సత్యనారాయణ, యాకుబ్, కుర్ర లింగయ్య, ఎంఎస్.రెడ్డి, కొట్టే రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

**సేవ చేసేవారికి అవకాశం ఇవ్వండి..**

మంథని రూరల్, నవంబర్16: నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేసే వారికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ కోరారు. మండలంలోని లక్ష్మీపూర్, గాజులపల్లి, ఆరెంద, మల్లారం, గోపాల్‌పూర్, ధర్మారం, సిరిపురం, గుంజపడుగు, మల్లెపల్లి, పోతారం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు ఆకుల కిరణ్, ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్,నాయకులు బర్ల సుధాకర్, వేల్పుల గట్టయ్య, రాజయ్య, పలువురు ఉన్నారు.

**తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం**

రామగిరి, నవంబర్ 16 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని పార్టీలు నాయకులు పేర్కొన్నారు. లద్నాపూర్‌లో ప్రచారం చేశారు. మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పాలనలో చేసిందేమీ లేదనారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారన్నారు. రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించారని వివరించారు. పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్వై నాయకులు పాల్గొన్నారు.




మహదేవపూర్ : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధూకర్

# బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

మహదేవపూర్, నవంబర్ 16 : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతున్నది. మంథని పట్టణంలోని రాజగృహలో బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల యూత్ నాయకులు ఎండీ అక్బర్ ఖాన్, జుబేర్, రహీం, మోహిన్, సుమేర్, ఫసీతో పాటు సుమారు 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పుట్ట మధూకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంతో పాటు పుట్ట మధు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో సల్మాన్ ఖాన్, సాజీద్, ఎండీ అలీం ఖాన్, ఇక్తియాజ్, పర్వేజ్, ఆలం, ఇమ్రాన్, సలీం బేగ్, ఖదీర్, ముషీర్ తదితరులు పాల్గొన్నారు.

**మాదారం నుంచి..**

మహాముత్తారం : మండలంలోని మాదారం గ్రామానికి చెందిన దయ్యం పోచయ్య, బెల్లంకొండ పోచయ్య బీఆర్ఎస్‌లో చేరగా, మంథని అభ్యర్థి, పుట్ట మధూకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాదారపు స్వామి, కొర్లకుంట సింగిల్‌విండో డైరెక్టర్ మహమ్మద్ అల్లావుద్దీన్, సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకటయ్య, పాలం సమ్మయ్య, క్రాంతికుమార్, బెల్లంకొండ వేణు తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం : బీఆర్ఎస్‌లో చేరిన వారితో పుట్ట మధూకర్



బీఆర్ఎస్‌లో చేరుతున్న ఇబ్రహీంపల్లి వాసులకు కండువా కప్పుతున్న పుట్ట మధు

# బీఆర్ఎస్‌లోకి ఇబ్రహీంపల్లి గ్రామస్తులు

కాటారం, నవంబర్ 16: కాటారంలో కారు వేగం పుంజుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో నచ్చి మండలంలోని పలు గ్రామాల నుంచి స్వచ్ఛందంగా వచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. దీనిలో భాగంగా బుధవారం రాత్రి మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన వంద మంది బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చారు. పార్టీ సీనియర్ నాయకుడు దబ్బెట రాజేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో వారంతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్ట మధు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని నియోజక వర్గంలో గతంలో పుట్ట మధు చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను బలపర్చేందుకు, తిరిగి పుట్ట మధును మెజార్టీతో గెలిపించుకునే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ దబ్బెట స్వామి, ఉపసర్పంచ్ రాజశేఖర్, నాయకులు మంతెన చిరంజీవి, రాజనాల సురేశ్, బొడ్డు లక్ష్మణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు గెలవాలని మేడారంలో పూజలు



మహదేవపూర్, నవంబర్ 16 : మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రస్తుత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన పుట్ట మధు వీరాభిమాని బండి మహేశ్ గురువారం మేడారం క్షేత్రంలోని సమ్మక్క – సారలమ్మలకు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించాడు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు భారీ మెజార్టీతో గెలవాలని అమ్మవార్లను వేడుకున్నాడు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బహుజన బిడ్డను గెలిపించుకోవాలి




మంథని : మాట్లాడుతున్న బహుజన సేన నాయకులు

మంథని, నవంబర్ 16: బీసీలంతా ఐక్యంగా ఉండి ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన బిడ్డ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని బహుజనసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటపల్లి సమ్మయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ పేర్కొన్నారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం వారు మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా బీసీలు అణిచివేతకు గురవుతున్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన బిడ్డ పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతోతో గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపై ఉందన్నారు. బహుజనుల రాజ్యం రావాలంటే బీసీ బిడ్డను అసెంబ్లీకి పంపించాలన్నారు. బీసీలు ఐక్యంగా ఉండి, పుట్ట మధుకు పలకాలని కోరారు. నియోజకవర్గంలో బీసీల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ అధికారంలో మాత్రం బీసీలు లేరన్నారు. బీసీ రాజ్యం కావాలంటే అసెంబ్లీలో బీసీ ఉండాలని, అప్పుడే బీసీలంతా అభ్యున్నతికి సాధిస్తారని చెప్పారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దపల్లి మధూకర్, నియోజకవర్గం అధ్యక్షుడు ఆకుల ప్రకాశ్, సంఘం ప్రచార కార్యదర్శి సతీశ్, మంథని మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, ఎస్సీ సంఘం నాయకులు కాసిపేట చంద్రశేఖర్, బహుజన సేన నాయకులు ప్రసాద్ గౌడ్ తెలిపారు.

**రేవంత్‌రెడ్డిని నమ్మద్దు**

రామగిరి, నవంబర్ 16 : ఓటుకు నోటుకు కేసులో అడ్డంగా దొరికిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మవద్దని ఓయూ జేఏసీ నాయకుడు వేల్పుల కుమార్ అన్నారు. సెంటినరీకాలనీలో గురువారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు వట్టి బూటకమన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి చెందిందన్నారు. తమ ఓయూ జేఏసీ బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఓయూ జేఏసీ నాయకులు రాంచందర్,దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్ చొరవతోనే రాష్ట్రం**

మహదేవపూర్, నవంబర్ 16 : ఉద్యమనేత కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఓయూ జేఏసీ నాయకుడు వేల్పుల కుమార్ అన్నారు. మహదేవపూర్‌లో సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కుటుంబం మంథని లో 40 ఏండ్లు అధికారంలో ఉండి అనేక పదవులు పొంది మంథని నియోజక వర్గ ప్రజల కష్టాలను ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. ఓయూ జేఏసీ నాయకులు రా మంచ దేవేందర్, అక్కపాక రమేశ్, శ్రీనివాస్, సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, కాళేశ్వర ఆలయ ధర్మకర్త కలికోట దేవేందర్ ,బీఆర్ఎస్ నాయకులు అన్కారి ప్రకాశ్, అన్కారి ప్రభాకర్, ఎండీ అలీం ఖాన్, కాళేశ్వర ఆలయ మాజీ చైర్మన్ పోత వెంకటస్వామి ,మెరుగు లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహదేవపూర్ : మాట్లాడుతున్న ఓయూ విద్యార్థి నాయకులు